
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 70 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 02, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## జోగులాంబ దేవాలయం చైర్మన్‌గా కొంకల నాగేశ్వర్ రెడ్డి

### జోగులాంబ దేవాలయ కమిటీ నియామకం



**అలంపూర్, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేసింది. అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులుగా ప్రకటించింది. ఆలయ కమిటీని ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# నేటి నుంచే.. బతుకమ్మ సందడి

### ఊరూవాడా ఇక సందడే సందడి

### శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు



**నిజామాబాద్,అక్టోబర్1(నమస్తే ఉదయం):** శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఎపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు.

పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు. స్కూళ్లకు కూడా 2వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు ముఖ్యంగా ఆడబిడ్డలు పల్లెలకు తరలి వెళతారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొననుంది.




# మూసీలోకి పోటెత్తిన వరద...

**గండిపేట్,అక్టోబర్ 01(నమస్తే ఉదయం):** ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ రిజర్వాయర్లు పూర్తిగా నిండిపోయాయి. వరదనీరు భారీగా వచ్చి చేరుతుండటంతో మంగళవారం అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఉస్మాన్‌సాగర్ ఆరు గేట్లు,మరోవైపు హిమాయత్ సాగర్ ఒక గేటును ఎత్తి నీటిని వదిలారు. దీంతో జంట జలాశయాల నుంచి మూసీలోకి వరద పోటెత్తింది.

మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,వరద పెరిగితే నీటమునిగే అవకాశం ఉందని తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా.. మూడు రోజుల క్రితం కూడా ఉస్మాన్ సాగర్ కు వరద పోటెత్తింది. ఎఫ్టీఎల్ స్థాయికి నీరు చేరడంతో.. గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.

## పలు రాష్ట్రాలకు కేంద్రం వరదసాయం

- ఎపికి రూ.1,036 కోట్లు.. తెలంగాణకు రూ.416.80 కోట్లు



**న్యూఢిల్లీ,అక్టోబర్1(నమస్తే ఉదయం):** దేశ వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర హోం శాఖ రూ.5,858.60 కోట్లు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటాలో భాగంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) అడ్వాన్స్ నుంచి 14 రాష్ట్రాలకు ఈ మేరకు హోంశాఖ నిధులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందాలు.. నష్టాన్ని అంచనా వేస్తూ ఇచ్చిన నివేదిక మేరకు తక్షణసాయంగా ఈ నిధులు కేటాయించింది. కేంద్ర బృందాల నుంచి పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు హోంశాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు మంజూరు చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు 1,492 కోట్ల వరద సాయం ప్రకటించింది.



## మంత్రి సురేఖకు ఇంత అవమానమా..?

- దండవేస్తే దారుణంగా అవమానిస్తారా
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్
- అవమానం చేసిన వారిని కోర్టుకీడుస్తానని హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్1(నమస్తే ఉదయం):** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు తనపై తప్పుడు పోస్టులు పెట్టింది బీఆర్ఎస్ నేతలేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. అధికారిక కార్యక్రమంలో భాగంగా ఒక తమ్ముడిగా మంత్రి సురేఖకు కండువా కప్పానని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుగా ప్రచారం చేశారని రఘునందన్ మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తమ పార్టీ నేతలను కంట్రోల్ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెట్టి కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు. హైదరాబాద్ భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ రఘునందర్ రావు మాట్లాడారు. తల్లి, అక్క, చెల్లి మధ్య ఉండే సంబంధంపైనా బీఆర్ఎస్ సోషల్ మీడియా సంస్కారహీనంగా పోస్టులు పెట్టింది. ఒక తమ్ముడిగా మంత్రి సురేఖను అడిగి మరీ నూలు పోగు దండ వేశా. అలాంటి దండను ప్రధాని మోదీ వచ్చినప్పుడూ వేశా. దీనిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసింది. అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా. దీనిపై పోస్టులు పెట్టిన వారిని ఒక లాయర్‌గా కోర్టుకు ఈడుస్తా. పోస్టు పెట్టిన అకౌంట్ డీపీలో హరీశ్ రావు, కేసీఆర్ ఫొటో ఉంది. ఆ పార్టీ నేతలకు సోషల్ మీడియా మీద నియంత్రణ లేదా?. తప్పుడు ప్రచారం చేసిన వాళ్లు మీవాళ్లు అయితే తీసుకొచ్చి పోలీసులకి అప్పగించండి.

మీకు సంబంధం లేని, మీరు జీతం ఇవ్వని వ్యక్తులు అయితే ఫిర్యాదు చేయండి. ట్రోలింగ్ చేసిన వారి వివరాలు సేకరించి ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశా. మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా సురేఖ అక్క వస్తే చేనేత సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లాలని నూలు పోగు దండ అడిగి వేశా. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వచ్చి నాకు శాలువా కప్పారు. ఇంత సంస్కారహీనంగా, సభ్యత లేకుండా మాట్లాడతారని అనుకోలేదు. కేటీఆర్, హరీశ్ రావు దీనిపై స్పందించి సోషల్ మీడియాను కంట్రోల్ చేసి క్షమాపణ చెప్పాలని ఎంపి డిమాండ్ చేశారు. హరీశ్ రావు తన ఫొటోలు వాడుకుని తప్పుడు ప్రచారం చేశారని అనుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. వ్యక్తుల వ్యక్తిత్వ హననం చేయడం మంచిది కాదు. మహిళల మీద ఆ పార్టీకి గౌరవం లేదు. తెలంగాణ తొలి కేబినెట్‌లో మహిళలకు బీఆర్ఎస్ చోటే ఇవ్వలేదు. వేలాది మంది సమక్షంలో జరిగిన కార్యక్రమాన్ని భూతద్దంలో చూపించి విమర్శలు చేసే వారిని చూస్తే బాధని పిస్తోంది. నా వల్ల అక్క సురేఖకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.

## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్

- మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?
- మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి
- మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,అక్టోబర్1(నమస్తే ఉదయం):** మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## అమెరికాలో చదువుకున్నావ్
# నీకు కామన్ సెన్స్ ఉందా?

- మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను
- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్1(నమస్తే ఉదయం):** అమెరికాలో చదువుకున్నావు అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శివాలెత్తారు. అంతటితో ఆగక.. మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను కేటీఆర్ అంటూ సవాల్ విసిరారు మంత్రి. దీనితో మూసీ ప్రక్షాళన వేదికగా.. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు జోరందుకున్నాయి. హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి దృష్టి సారించింది. మూసీ సుందరీకరణకై ప్రక్షాళన చేసేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో 55 కి.మీ పరిధిలో మొత్తం 40 వేల ఆక్రమణలను అధికారులు గుర్తించారు. తాజాగా వాటి కూల్చివేతలను సైతం ప్రారంభించారు అధికారులు. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో గల ఆక్రమణ దారులు మాత్రం నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో.. ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం చేస్తున్న చర్యల పట్ల బీఆర్ఎస్ ముందు నుండి విమర్శలు గుప్పిస్తోంది. అయితే కాంగ్రెస్ మిగతా.. 2లో

## పేదల కలలను చిదిమేస్తున్నారు..

- ఇక్కడ పేదల గృహాలను కూల్చేస్తున్నారు
- శిథిలాలతో జీవితాలను వెతుక్కుంటున్నారు
- మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్,అక్టోబర్1 (నమస్తే ఉదయం):** ఇక్కడ పేదల గృహాలను కూల్చేస్తున్నారు. వారి కలలను చిదిమేస్తున్నారు. ఆ కూలిన ఇంటి శిథిలాలతో వారి జీవితాలను వెతుక్కుంటున్నారు అంటూ తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ను ఏఐసీసీ అగ్ర నేత రాహూల్ గాంధీకి సైతం ట్యాగ్ చేశారు. హైదరాబాద్ లో మూసీ నది ప్రక్షాళన కోసం అక్రమ కట్టడాలను తొలగిస్తుండగా.. అక్కడ కొందరు చిన్నారులు ఇంటి శిథిలాల వద్ద దీనంగా ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ వీడియోను పోస్ట్ చేస్తూ.. కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా శంకర్ నగర్, చాదర్‌ఘాట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇంటిని కూలగొడితే.. తమ చిట్టి చేతులతో అమాయకంగా ఒక్కొక్క రాయిని పేర్చుతూ పిల్లలు ఆడుకుంటున్నారు. మూసీ సుందరీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడి ఆక్రమణలను తొలగిస్తోంది. మూసీ ప్రక్షాళన ప్రభుత్వ ధ్యేయమంటూ.. అక్కడి ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ గృహాలను మంజూరు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్కడి నిర్వాసితులు కూడా ప్రభుత్వానికి సహకరించే స్థితి ప్రస్తుతం ఉందని చెప్పవచ్చు. మంగళవారం నుండి అక్కడి ఆక్రమణలను ప్రభుత్వం తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఇరువురు చిన్నారులు తమ ఇంటి శిథిలాల వద్ద ఆడుకుంటూ ఉండగా.. ఎవరో ఆ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ వీడియోపై మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. వారి గూడుని కూల్చేసారు.. వారి కలలను చిదిమేసారు.. ఆ కూలిన ఇంటి శిథిలాలలో వారి జీవితాలను వెత్తుకుంటున్నారు.. మంత్రులను వచ్చి చెప్పమనండి.. వీళ్ళు కూడా డబ్బులు తీసుకున్నారని, మీరొచ్చి ఆ చిట్టి తల్లులకు చెప్పండి.. మీ ఇళ్ళు కూల్చి, మాల్స్ కడుతున్నాము.. మీ బ్రతుకులు బాగుపడతాయని.. ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన అంటూ ట్వీట్ చేసి రాహూల్ గాంధీకి ట్యాగ్ చేశారు.

## తప్పడు వాగ్దానాలతో..
# తప్పదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

- 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా
- కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం
- హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**చండీగఢ్,అక్టోబర్1(నమస్తే ఉదయం):** హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత మిగతా.. 2లో

నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక




## పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు... ఆడిపాడిన ఉపాధ్యాయులు, విద్యార్థులు.

**మొయినాబాద్ అక్టోబర్ 01,(నమస్తే ఉదయం):** తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ సంబరాలను పాఠశాలల్లో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, అమ్డాపూర్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక,ఆజీజ్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ గౌడ్లు పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థులకు దసరా సెలవులు ప్రారంభం కావడంతో మంగళవారం పాఠశాలలో మధ్యాహ్నం నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాల్లో ఆటపాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులే తీరొక్క పూలతో బతుకమ్మలను ఏర్పాటు చేసి విద్యార్థులతో కలిసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలతో నృత్యాలు చేశారు.

## పయనీర్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**రాజేంద్రనగర్, అక్టోబరు1(నమస్తే ఉదయం):**
మైలార్ దేవ్ పల్లి డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్ లో గల పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ లో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీలు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంరెడ్డి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణలో ప్రముఖమైన పండుగ అన్నారు. ఈ పండుగను 9 రోజులపాటు మహిళలు




పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఎంతో ఘనంగా నిర్వహిస్తారన్నారు. గౌరీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజించే పండుగ ఇది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్ ప్రవీణారెడ్డి, డైరెక్టర్లు ఎస్ సాకేత్ రెడ్డి , ఎస్ శ్రేయా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ వి. రంగారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ బి సుదీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):**
కేటిదొడ్డి మండలం పాతపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు కె.తరుణ్, రాఘవేంద్రలు షూటింగ్ బాల్ లో రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పి.మోహన్ మురళి మరియు క్రీడా శిక్షకుడు విజయ్ వర్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 18 న కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలల్లో గద్వాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం





వహించి చక్కటి క్రీడా నైపుణ్యాలను కనబరచడంతో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు బీహార్ లోని బుద్ధగయాలో నిర్వహించు జాతీయ స్థాయి 43వ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు తరుణ్, రాఘవేంద్రలు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జి. చంద్రసేనారెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్,సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):**
తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయినిలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆటలు ఆడారు. కోలాటాలతో, ఆటపాటలతో అత్యంత ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ సందడి చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్ మాట్లా




డుతూ తెలంగాణ ఆడబిడ్డల ప్రత్యేక పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## నేడు జాతిపిత మహాత్మాగాంధీ జయంతి

**రాజేంద్రనగర్, అక్టోబరు1(నమస్తే ఉదయం):** అహింసా మార్గంలో భారత దేశ స్వాతంత్రం సాధించవచ్చు అని సూచించి విజయం సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. రాజేంద్ర నగర్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు ప్రభాత్ భేరీ నిర్వహించనున్నారు. నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి రాజేంద్రనగర్ పుర వీధులలో గాంధీజీని స్మరిస్తూ నగర సంకీర్తన చేయనున్నారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

**బుద్వేల్, హైదర్ గూడ, బాబుల్ రెడ్డి నగర్,, టీఎన్జీవో కాలనీలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు:**
బుద్వేల్ శ్రీ కుసుమ హర నాథ బాబా మందిరం ఆవరణలో గల గాంధీజీ విగ్రహం వద్ద, హైదర్ గూడ గాంధీ బొమ్మ వద్ద, శివరాంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆవరణలో, బాబుల్ రెడ్డి నగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద , టీఎన్జీవోస్ కాలనీలోని ఆర్యవైశ్య యువజన సంఘం ఆవరణలో, మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించడానికి ఆయా సంఘాల సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి

**శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య**

**శంషాబాద్, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలలో శంషాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆందోళన చేయబడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాన్ని వక్రీకరించడం తగదని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో 96 వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ కనీసం ఆరు గ్యారెంటీలను కూడ అమలు చేయలేదని అన్నారు. ప్రతి ఇంట్లో ఆడపడుచులకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు ఒకరికి కూడా నయా పైస ఇయ్యలేదని అన్నారు. రైతుబంధు. రైతు భరోసా పథకాలనుఅస్తవ్యస్తంగా తయారు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టెందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను గుర్తు చేయడం కోసం భారతీయ జనతా పార్టీ దీక్ష చేపట్టిందని దానిని కూడా వక్రీకరించడం ఎంతవరకు సమంజసం అని చిటికెల వెంకటయ్య ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోగా ప్రజల దృష్టిని మళ్ళించడం



కోసం హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వెంకటయ్య హెచ్చరించారు.

## మూసీ బఫర్ జోన్‌లో నివాసముంటున్న వారు ఆందోళన చెందవద్దు

**- కాంగ్రెస్ నాయకుడు సామ ఇంద్రపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్, అక్టోబరు1(నమస్తే ఉదయం):**
మూసీ బఫర్ జోన్ ప్రాంతాలలో ఇండ్లు, అపార్ట్మెంట్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మూసీ రివర్ బెడ్ ప్రాంతంలో ఉన్న నివాసాలకు మాత్రమే మార్కింగ్ చేశారన్నారు. బఫర్ జోన్ ఎంత వరకు వస్తుందో అని గుర్తులు పెట్టారన్నారు. తప్ప బఫర్ జోన్ ఇండ్లు కూలుస్తామని కాదన్నారు. అదికారులు కేవలం మార్కింగ్ మాత్రమే వేశారన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను మూసి పరి వాహక ప్రాంతంలో ఉన్న నివాసాల వాళ్ళు నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అనేక అవినీతి అక్రమాలు



జరిగాయని, వాటిని కప్పిపుచ్చుకోవడానికే ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం పైకి ఉసి గొల్పాలని కేటీఆర్ ప్రయత్నిస్తున్నదన్నారు. మూసీ బఫర్ జోన్‌లో పట్టా భూములలో నిర్మాణాలు చేసుకున్న వారి జోలికి ప్రభుత్వం వెళ్లదని సూచించారు.



## స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం... అందరి సహకారంతోనే పరిశుభ్రత

**- మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి**

**శంషాబాద్, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):**
స్వచ్ఛతా హీ సేవా 2024లో భాగంగా మంగళవారం ఉదయం శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడ సర్వీస్ రోడ్ లో 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ .కోలన్ సుషం మహేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ బి.సుమన్ రావు పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉండగలుగుతారని వారు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇంస్పెక్టర్ బి. లక్ష్మయ్య పాఠశాల విద్యార్థులు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, నగర దీపికలు పాల్గొన్నారు.



## బండి రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకనకదుర్గ ఆలయ కమిటీ...

**ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ కమిటీ సభ్యులు...**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గా ఉత్సవ కమిటీ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, జనరల్ సెక్రటరీ హేమంత్, ఎడ్ల మనోజ్, టెక్మల కృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కార్డులను ఎక్స్టెన్షన్ చేసుకోండి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు1(నమస్తే ఉదయం):**
జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డు గడువును డిసెంబర్ 31 వరకు పొడిగించిన దృష్ట్యా, పాత్రికేయుల అక్రెడిటేషన్ కార్డులు గురువారం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనంలోని ఎక్స్టెన్షన్ చేసుకోవాలని జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఓ ప్రకటన లో తెలిపారు. డీపీఆర్ఓ కార్యాలయం కొంగరకలాన్ నందు ఎక్స్ టెన్షన్ చేయడం జరుగుతుందన్నారు. పాత్రికేయులు తమ ఒరిజినల్ అక్రెడిటేషన్ కార్డుతో డీపీఆర్ఓ కార్యాలయానికి విచ్చేసి, కార్డులను ఎక్స్ టెన్షన్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## అమెరికాలో చదువుకున్నావ్ నీకు కామన్ సెన్స్ ఉందా?

(మొదటి పేజీ తరువాయి)

కూడా అదే స్థాయిలో ఎదురుదాడికి దిగింది. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొంచెం ఘాటుగానే బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. అంతేగాక డైరెక్ట్ గా మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సైతం విమర్శలు ఎక్కుపెట్టారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను మూసీ ప్రక్షాళన కోసం 11 రోజులు దీక్ష చేసినట్లు, మానవత్వం ఉన్న ప్రతి మనిషి మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇస్తారన్నారు. ఇక్కడి ఆక్రమణలు తొలగించేందుకు ప్రజలను ఒప్పిస్తామని, అలాగే ప్రభుత్వం తగిన రీతిలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం చేస్తామన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి మానవత్వం లేదని, అందులో కేసీఆర్, కేటీఆర్ లకు అస్సలు లేదన్నారు. అమెరికాలో చదవుకున్నావ్.. కేటీఆర్ అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. త్వం ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుంటే.. మరో వైపు ఓర్వలేని బీఆర్ఎస్ ప్రజలను పలు విధాలుగా రెచ్చగొడుతుందన్నారు. అయితే ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేదని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు తాము పాటుపడుతుంటే.. అభివృద్ధిని అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తుం దన్నారు.

## తప్పుడు వాగ్దానాలతో.. తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడింది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకు వస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.



## పాఠశాలలో ముందస్తు
# బతుకమ్మ సంబురాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మంగళవారం గద్వాల నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యా



యులు, విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడిపాడా రు. దాండియా, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్1(నమస్తే ఉదయం):** బతుకమ్మ సంబరాలు సందర్భంగా మంగళ వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా గద్వాల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి హాజరయ్యారు. వారిని పాఠశాల యన్.సి.సి విద్యార్థుల కవాతుతో స్వాగతం పలికారు. విద్యార్థులు ఉపాధ్యాయినిలు ప్రకృతిలో దొరికే సహజ పుష్పాలతో తయారు చేసిన బతుకమ్మ రూపంలో ఉన్న గౌరమ్మకు కవితా దేవి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని సరైన ప్రణాళికలతో ముందుకు సాగి విజయం సాధించాలని ఆ విజయాన్ని మీ తల్లిదండ్రులు చూసినప్పుడు వారి ఇంట్లో పండగ వాతావరణం



నెలకొంటుందని అదే అసలు సిసలైన పండుగని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా విద్యార్థులతో ఉపాధ్యాయులతో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి కవితా దేవి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్ నర్సయ్య, సీనియర్ ఉపాధ్యాయులు బి విష్ణు, యువతి, హైమావతి, సునీత భాయి, సౌమ్య దేవి, కవితా, శివ ప్రియా, రాధిక, కృష్ణ, సవారన్న, నాగరాజు, మహేందర్, రహిమత్, రాజు, జానకి రాముడు, యన్.సి.సి ఉపాధ్యాయుడు రాముడు, రాధాకృష్ణారెడ్డి, ప్రశాంత్, కేశవ్, దౌలత్, మరియు కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

## ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న
# దొంగల అరెస్టు




**గద్వాల(కేటిదొడ్డి), అక్టోబర్ 1(నమస్తే ఉదయం):** తాళాలు వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను మంగళవారం కేటిదొడ్డి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన ప్రకారం సెప్టెంబర్ 30న యర్సన్ దొడ్డి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి పట్టపగలే తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా చింతలకుంట గ్రామానికి చెందిన మహేష్, కురువ మహేష్ లను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో తామే ఆ దొంగతనానికి పాల్పడినట్లు నిందితులు ఒప్పుకోవడంతో వారి నుంచి రూ.1 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులు
# ప్రజలందరిపై ఉండాలి

**- ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 01(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర కాలనీ గాయత్రి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం మణికొండ వెంకటేశ్వరకాలనీలో గాయత్రీ మాత ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను ఆలయ కమిటీ చైర్మన్ బి.ఉపేంద్రనాథ్ రెడ్డి స్వాగతించారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అంతేకాకుండా ఆధ్యాత్మిక శాంతిని,దీవెనలను



ప్రసాదించేలా ఆలయం ఉందని అన్నారు.గాయత్రి మాత మంత్రం వేదాల మూలమంత్రంగా పూజించబడుతున్నదని, ఈ ఆలయం భక్తులకు మానసిక ప్రశాంతతను అందించడానికి ముఖ్యమైన స్థలమవుతుందన్నారు. అనంతరం బి.ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ... వెంకటేశ్వరకాలనీ ప్రజల కోసం ఈ ఆలయ నిర్మాణం ఆధ్యాత్మికతను,సమాజంలో సద్బుద్ధిని ప్రేరేపించే కేంద్రంగా నిలుస్తుం దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేశ్,రామకృష్ణారెడ్డి,కౌన్సిలర్లు శైలజ,వందన నాగేశ్, ఎల్ల లావణ్య,పద్మారావు, నవీన్,షైక్ ఆరిఫ్,ఆరిఫ్ భాయ్,బషీర్ భాయ్,ఎ. రాజు,జయరాజ్, భాను చందర్, లక్ష్మి,శివగంగా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# రాజేంద్రనగర్ అభివృద్ధే లక్ష్యం..

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోడ్ల వ్యవస్థ పటిష్టతకు చొరవ : ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**రాజేంద్రనగర్,అక్టోబర్ 01(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోడ్ల వ్యవస్థను పటిష్టం చేసి ఎందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు.నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను పటిష్టం చేయడం వల్ల వాణిజ్య లావాదేవీలు సైతం బలోపేతం కావడానికి దోహద పడుతుందని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నివాసంలో హెచ్ఆర్ డి సిఎల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు.అందులో భాగంగా నియోజకవర్గంలో హెచ్ఆర్ డిసిఎల్ ఆధ్వర్యంలో వేసే రోడ్ల పనులపై ఆయన చర్చించారు.ప్రధానంగా శంషాబాద్ నార్సింగి మున్సిపాలిటీలలో రోడ్డు పనులకు రూ.200.25 కోట్లు,శంషాబాద్ రైల్వే క్రాసింగ్ నుంచి ధర్మగిరి వరకు రూ.60 కోట్లు,శంషాబాద్ బస్ స్టాప్ నుంచి వయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ రాళ్లగూడ రోడ్డుకు రూ.48 కోట్లు,ఎన్ హెచ్ 44 జంక్షన్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు,నార్సింగి మున్సిపల్ లింక్ రోడ్డు కలుపుతూ ఓఆర్ఆి సర్వీస్ రోడ్డు మంచిరేవుల వద్ద రూ.13 కోట్లు, నియో పోలీస్ లేఅవుట్ కోకాపేట్ నుంచి పైప్ లైన్ లింక్ రోడ్డు రూ.35 కోట్లు,లింకు రోడ్డు కనెక్టింగ్ బీరప్ప దేవాలయం నుంచి పైప్లైన్ రోడ్డుకు రూ.8.25 కోట్లు పనులను ఆయన అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో చేపట్టే రోడ్డు పనులకు నాణ్యతతో చేపట్టాలని తెలిపారు.త్వరితగతిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ విక్రం,శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమంత్ రావు,ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):**
ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధి కారులకు ఆదేశించారు. మంగళవారం పట్టణ శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పనులు, వాటి పురోగతిపై వివరాలు అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సంధ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాల వసతులకు అనుగుణంగా, జి ప్లస్ వన్ నిర్మాణం పూర్తి చేయాలని, తరగతి గదులు, ల్యాబ్‌లు మొదలైన విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్ట్ మ్యాప్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ పరిశీలిం చారు. పనులు అన్ని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశిం చారు. అంతకుముందు పాత ఎస్పీ కార్యాలయం, గంజిపేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలను సంద ర్శించి, అన్ని తరగతులు, ల్యాబ్‌లు పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుతం కళాశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నారని, ద్వితీయ మరియు తృతీయ సంవత్సరాల విద్యార్థులు పాత ఎస్పీ కార్యాలయంలో ఉంటుండగా, మొదటి సంవత్సరం విద్యార్థులు గంజిపేటలో ఉంటున్నారని ప్రిన్సిపాల్ వివరిం చారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రిన్సిపాల్, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను వివరించారు.కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం కొద్ది నెలల్లో పూర్తవుతుందని, అప్పటి వరకు కొత్త బ్యాచ్ నర్సింగ్ విద్యార్థులకు గంజిపేటలో తాత్కాలికంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, నిర్మాణం పూర్తయ్యాక అన్ని మౌలిక వసతులతో కూడిన కొత్త ప్రాంగణానికి విద్యా ర్థులను తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హను మంతమ్మ ,టి. జి ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ సురేష్, ఎ.ఈ రహీముద్దీన్, కళాశాల సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జోలికి వస్తే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టిన గతే
# కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుంది..

## హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదు:ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1 (నమస్తే ఉదయం):**
కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో హైడ్రా విషయంలో ప్రజలు తిరగబడితే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టిన గతే ప్రభుత్వానికి పడుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ హైడ్రా న్యాయ స్థానాల నిర్ణయాలను, చట్టాలను సైతం గౌరవించని పరిస్థితి రాష్ట్రంలో నెలకొం దన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ పేదప్రజల జోలికి వస్తే సహించేదిలేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని బోయిన్ చెరువును మంగళవారం ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా హరిజన బస్తీకి చెందిన పేద ప్రజలు తమ నివాసాలను కూల్చివేస్తారన్న భయాందోళన వ్యక్తం చేయగా ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని చెరువుల పూర్తి సమగ్ర సమాచారాన్ని తనకు అధికారులు అందజేయాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే రాజకీయ నాయకుల పై ఘాటైన విమర్శలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ భయపడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, న్యాయస్థానాలను ఆశ్రయిస్తా మని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్ద



నరసింహా యాదవ్, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, మక్కల నర్సింగ రా వు, ఇజాజ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి దారుణం



**- బుర్కుంట సతీష్**

**శంషాబాద్,అక్టోబర్ 1(నమస్తే ఉదయం):**
ప్రజలకు అండగా నిలవడానికి వెళ్లిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు కాన్వాయ్ పై దాడి చేయడం దురదృష్టకరమని శంషాబాద్ మండల మాజీ డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో. హైడ్రా పేరుతో జరుగుతున్న కూల్చివేతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి అండగా నిలవడానికి వెళ్లిన తారక రామారావు కాన్వాయ్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం పట్ల సతీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రజలకు మేలు చేయాల్సింది పోయి ప్రజలకు నీడ లేకుండా చేస్తున్నారని దానిని అడ్డుకోవడానికి వెళ్లిన కేటీఆర్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి వీరాంగం సృష్టించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి సంఘటనలకు చోటు లేదని టిఆర్ఎస్ పార్టీకి తిరిగి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులకు పాల్పడు తున్నారని ఆరోపించారు.

త్వరలో జరగబోయే పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నాయని అందుకే దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని సతీష్ పేర్కొన్నారు.

# రెండు ఎకరాల భూమి కావాలని, లేనిపక్షంలో రూ.50 లక్షలు ఇవ్వాలని

# డిమాండ్ చేస్తున్న స్థానిక ఇంద్రానగర్ కాలనీవాసులు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1 (నమస్తే ఉదయం):** కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో గల ఇంద్రానగర్ బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నామని, ఇతరుణంలో రేవంత్ రెడ్డి ఎంపీ అయిన తర్వాత బస్తీలో కృష్ణారావు సహాయ సహకారాలతో బస్తీని మరింత అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఈ బస్తిని పర్యటించి తమ వంతు సహాయ సహకారం కూడా అందిస్తామని తెలిపారని అన్నారు. ఈ తరుణంలో స్థానిక బస్తీ వాసులు

## ఇంద్రానగర్ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

పర్యటించి ఇందిరానగర్ అభివృద్ధి కోసం రూ. 1కోటి నిధులు కేటాయించారని స్థానిక బస్తీ వాసులు తెలిపారు. ఇంద్రానగర్ బస్తీలో పలు పార్టీలకు చెందిన వారు అయినప్పటికీ పార్టీల కతీతంగా బస్తీని అభివృద్ధి చేసుకోవాలని ముక్తకంఠంతో ముందుకు సాగుతున్నామన్నారు. గతంలో ఈ బస్తీ గుడిసెలలో నివాసం ఉంటూ వర్షాలు వస్తే పందులు కూడా నివాసం ఉండేదని తెలిపారు. ఈ బస్తి అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం బస్తీలో రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, లేనిపక్షంలో రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి కాలనీ వాసులు ఒప్పుకోకపోవడంతో మంగళవారం తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, దేవని సతీష్ మాదిగ, సంజీవరావు మాదిగ, మోజేష్ మాదిగ లతో కలిసి ఇంద్రానగర్ బస్తీలో



తిరుగుతూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టేందుకు సంసిద్ధమయ్యారని తెలిపారు. ఈ క్రమంలో కాలనీవాసులు అందరూ ఏకమై వచ్చిన నాయకులతో పూర్తి వివరాలు వెల్లడించిన వారు వినే పరిస్థితిలో లేరని తెలిపారు. దళితులకు న్యాయం చేస్తానని చెప్పి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కనీస ప్రోటోకాల్ పాటించకుండా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్ కు ఏలాంటి సమాచారం అందించకుండా రావడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదని అన్నారు. స్థానిక ఎస్సీ సంఘం అధ్యక్షుడితో కూడా ఎలాంటి సమాచారం అందించకుండా కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం బస్తీలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇంద్రానగర్ కాలనీ వాసులకు వెయ్యి గజాల స్మశాన వాటిక కోసం ఇచ్చారని, కొందరికి ఇండ్లు లేని వారికి ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవడం జరిగిందన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్మశాన వాటికను అభివృద్ధి కోసం కోసం నిధులు కేటాయిస్తామన్నారని తెలిపారు. ఇంద్రానగర్ కాలనీలో లేని పోని అబండాలు మోపి స్థానిక ప్రజలలో ప్రకంపనాలు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. కాలనీకి సంబంధించిన ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ, స్థానికంగా ఉన్న ఎస్సీ సంఘం అధ్యక్షుడితో కూడా ఏలాంటి చర్చ జరపకుండా నాయకులను వెంటేసుకుని రావడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాల్లో

# బతుకమ్మ పండుగ ఎంతో ప్రాముఖ్యం

### -ఘనంగా ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల విద్యార్థులు బతుకమ్మ సంబరాలు

**మొయినాబాద్, అక్టోబర్ 01 (నమస్తే ఉదయం):** మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ సమీపంలో గల ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల విద్యార్థులు మంగళవారం బతుకమ్మ వేడుకల సంబరాలను ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు మాట్లాడుతూ... విద్యార్థులు తెచ్చిన తీరొక్క పూలతో భక్తి శ్రద్ధలతో పేర్చిన బతుకమ్మలు మధ్యలో పెట్టి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆట పాటలతో చక్కగా ఆడి పాడారు. ముఖ్యంగా విద్యార్థులు చక్కటి స్టెప్పులతో వేసిన బతుకమ్మ ఆట బాగా ఆకట్టుకుంది ఎన్టీఆర్ విద్యాసంస్థల చిన్నారులు వేసిన కోలాటలాటాలు డీజే పాటలతో సందడి చేశారు తెలంగాణలో బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకునే పండుగగా అభివర్ణించారు ప్రకృతితో మమేకమై, పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఆట,పాటలు మనిషికి ఆహ్లాదాన్ని కలిగించి ఒత్తిడిని జయించే చక్కటి ఔషధంగా పనిచేస్తాయని, నేటి ఉరుకుల పరుగుల ప్రపంచంలో అది ఎంతో అవసరమని ఆయన తెలిపారు. చివరికి పోయిరా బతుకమ్మ, మళ్లి రావమ్మా అంటూ భక్తి శ్రద్ధలతో బతుకమ్మను సాగనంపారు , బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాల్లో బతుకమ్మ పండుగ ఎంతో ప్రాముఖ్యం అతి ముఖ్యమైన



పండుగని వివిధ రకాల పువ్వులను తంగేడు పూలు మరియు ప్రకృతిలో లభించే అనేక రకాల పూలతో బతుకమ్మలు పేర్చుకొని తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టారని ఆయన విద్యార్థులను కొనియాడారు విద్యార్థులు అందరు కలిసి ఆటపాటలతో అలరించారు తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు నిలయమై, గౌరీదేవికి ప్రతీకగా పూలప్రకృతి పండుగను ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల విద్యార్థులు వైభవంగా నిర్వహించారు అనంతరం పక్కనే ఉన్న గండిపేట చెరువులో నిమజ్జనం చేసి ప్రసాదాలను ఒకరికొకరు పంచుకున్నారు.

అనంతరం అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్ డాక్టర్ ఎం.వి రామారావు, ప్రిన్సిపాల్ ఎస్ జె రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నరసింహ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన

# వ్యవసాయ విస్తరణ అధికారులు

### నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):** డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే సాధ్యం కాదని, ఏపీలో మాదిరిగా సహాయకులను నియమించాలని, ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా వివిధ మార్గాల్లో సర్వే క్లస్టర్ల పరిధిలో ఉండే భూముల వద్దకు వెళ్లి సర్వే చేసేందుకు సమయం సరిపోదని, చాలా రిస్కుతో కూడుకున్న పని అని వ్యవసాయ విస్తీర్ణాధికారులు వాపోయారు. డిజిటల్ క్రాప్ సర్వే కొరకు గ్రామ



చేయించాలని కోరుతూ.... మంగళవారం వ్యవసాయ విస్తీర్ణాధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏఈఓ సంఘం జిల్లా అధ్యక్షుడు లోకరాజు మాట్లాడుతూ...

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న డిజిటల్ క్రాప్ సర్వే పై క్లస్టర్ మొత్తం ఒక వ్యవసాయ విస్తీర్ణాధికారి చేయటం కష్టతరమైనదన్నారు. ఇప్పటికే తాము పనిభారంతో సతమతం అవుతున్నామని, తమ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు సమస్యలు విన్నవించినా ఇంకా పరిష్కారం చూపకుండా ఏఈఓ లపై ఒత్తిడి తీసుకొస్తునందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసాయ విస్తీర్ణాధికారుల జేఏసీ ఐకాస పిలుపు మేరకు ఈ రోజు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలో ఏఈఓలు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వేపై ఏఈఓ లకు వెసులుబాటు కల్పించాలని కోరారు.



## బిజెపివి రైతు దీక్షలు కాదు...

# దొంగ దీక్షలు

### శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్

**శంషాబాద్, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీ నాయకులు దొంగదీక్ష చేపట్టారని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకం కూడా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేస్తుందా అని గడ్డం శేఖర్ యాదవ్ ప్రశ్నించారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కె దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు ( కేటీఆర్ ) హైడ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.

ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ దేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలు గుణపాఠం నేర్చుకోలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి. టీఆర్ఎస్ లకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.

# పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### ఈ-పాస్‌తో మాత్రమే ఎరువులు విక్రయించాలి : జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(నమస్తే ఉదయం):** పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్ సూచించారు. మంగళవారం ధరూర్ రైతువేధికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో సడీఏఓ మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన వేరుశనగ పంటల సస్యరక్షణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. అనంతరం డీఏఓ ధరూర్ మండలంలోని ఫర్టిలైజర్ షాపులను ఎంఏఓ శ్రీలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు ఫర్టిలైజర్స్, ఆగ్రో కెమికల్ షాపులను తనిఖీ చేసి, ప్రతి ఎరువు బస్తాను పాయింట్ ఆఫ్ సేల్ ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలన్నారు. ఈ మిషన్ లో ఉన్న బ్యాలెన్స్ ఎరువుల వివరాల ప్రకారం షాప్ లో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులను



వ్యక్తయించాలని లేనిపక్షంలో సంబంధిత డీలర్స్ షాప్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగ తెలంగాణ

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక...

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1 (నమస్తే ఉదయం):** బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండగ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీమణి వడ్డేపల్లి యామిని అన్నారు. మంగళవారం కూకట్ పల్లిలో లో బతుకమ్మ వేడుకలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక అన్నారు. బతుకమ్మ అంటే పూల పండుగ అని, కలిపి తెలంగాణలో దశాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ పండగల్లో పెద్దపీట వేస్తాయని తెలిపారు.



## తెలంగాణలో రౌడీ రాజకీయాలకు

# ఇది పరాకాష్ట..

### కేటీఆర్‌పై దాడిని ఖండించిన రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబరు1(నమస్తే ఉదయం):** మూసీ బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి తీవ్రంగా ఖండించారు.

గోల్నాక మూసీ బాధితులను పరామర్శించేందుకు మంగళవారం వెళ్తుండగా ముషీరాబాద్‌లో కేటీఆర్ కారును అడ్డుకుని దాడి చేశారన్నారు. ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి ఒక పిరికిపంద చర్య అన్నారు. ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల మీద దాడులు చేయడమేనా ప్రజా పాలన అంటే అని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల ఇళ్ల మీద దాడులు, నాయకుల అరెస్టులు, అక్రమ కేసులు పెట్టడమేనా ప్రజాస్వామ్యం అంటే అని పోరెడ్డి ధర్మారెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్‌పై దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే శిక్షించాలని పోరెడ్డి ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు తెలంగాణలో నడుపుతున్న బుల్డోజర్ రాజకీయాన్ని వ్యతిరే కిస్తూ ప్రజలకు అండగా నిలవడానికి వెళ్తున్న కేటీఆర్‌పై కాంగ్రెస్ దాడికి దిగడం తెలంగాణ ప్రజలపై దాడిగా సమాజం చూస్తుందన్నారు. కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పిట్ట బెదిరింపులకు భయపడే నాయకుడు కాదన్నారు. ఇలాంటి చర్యలు మానకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

తెలంగాణ ప్రభుత్వానికి అమాయక పేద ప్రజల




ఇళ్లు కూల్చడానికి ధైర్యం ఉంది కానీ..దాని బాధితులను పరామర్శించేందుకు ప్రతిపక్ష నాయకులు వెళ్లడం చూసి తట్టుకునే ధైర్యం లేదని విమర్శించారు. ఇలాంటి హేయమైన చర్యలు మీ నిరంకుశ పోకడలకు అద్దం పడుతున్నాయని అన్నారు. వీటిని వెంటనే ఆపేయడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733